TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | శనివారం మే 30, 2026 | సంపుటి : 01 సంచిక : 121 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

# 'నైరుతి' రాక మరింత ఆలస్యం

- నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యం
- జూన్ 4 లేదా 5న కేరళ తీరానికి చేరే అవకాశం
- ముందుగా మే 26న వస్తాయని ఐఎండీ అంచనా
- ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాల వేగం తగ్గింది
- కేరళ తర్వాత 2-3 రోజుల్లో తెలంగాణలోకి ప్రవేశం
- గతేడాది మే 24నే కేరళను తాకిన నైరుతి
- ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షాల సూచన
- జూన్‌లో పలు రాష్ట్రాల్లో వడగాలుల హెచ్చరిక



మిగతాది 2లో

# జవాబుదారీతనం ఉండాల్సిందే..

## నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేజి 2లో ▶



# ఎస్ఐఆర్‌పై నేతలంతా సంపూర్ణ అవగాహనతో ఉండాలి: సీఎం రేవంత్


**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తలెత్తే సమస్యలపై నాయకులందరికీ సంపూర్ణ అవగాహన ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.**

**ఎస్ఐఆర్ వల్ల లంబాడీ, ఆదివాసీ, వలస కార్మికులు, దళితులు, మైనార్టీలు మరియు మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.**

హైదరాబాద్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తలెత్తే సమస్యలపై నేతలంతా సంపూర్ణ అవగాహనతో ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. లంబాడీ, ఆదివాసీ, వలస కార్మికులకు ఎస్ఐఆర్ పెద్ద సమస్య కావొచ్చన్నారు.

"ఎస్ఐఆర్‌తో దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశముంది. దీనివల్ల తలెత్తే సమస్యలపై నేతలకు పూర్తి అవగాహన ఉండాలి. ఎస్ఐఆర్ కోసం అన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్‌ఛార్జ్‌లను నియమించాలి. వారు సరిగా పనిచేస్తే ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూడొచ్చు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను 10 రోజులకోసారి కలుస్తాను. నెలలో 3 రోజులు కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తా. నాతో సహా అందరూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే. బూత్ ఎన్‌రోలర్ల సాయంతో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ సభ్యత్వాలు చేయించాం.





# దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు తెలంగాణ నుంచే:

## మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో 13వేల వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2 లక్షల మంది సిబ్బంది సేకరణలో పాల్గొంటున్నారని చెప్పారు. సేకరణ కేంద్రాలకు 20.86 కోట్ల గన్నీ బ్యాగులు పంపామన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రూ.11,050 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "ధాన్యం సేకరణకు బిహార్, బెంగాల్ కార్మికులపై ఆధారపడి ఉన్నాం. బెంగాల్ ఎన్నికలకు కార్మికులు స్వస్థలాలకు వెళ్లి రావడం ఆలస్యమైంది. మద్దతు ధర కోసం మా ప్రభుత్వం రూ.49 వేల కోట్లు వెచ్చించగా.. గత ప్రభుత్వం రూ.10వేల కోట్లే ఇచ్చింది. ఈ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఈ మాట కేంద్రమే చెప్పింది. గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొనుగోళ్ల కంటే ఇప్పుడు ఎక్కువ కొంటున్నాం. కేంద్ర ప్రభుత్వ విధానాలు పాటిస్తూ చెప్పిన దానికంటే అదనంగా కొనుగోలు చేశాం.

# న్యాయవాది స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియోతో ఢీకొట్టి హత్య: సీపీ సజ్జనర్



హైకోర్టు న్యాయవాది ఖాజా మొహిజుద్దీన్ హత్య కేసును ఛేదించామని హైదరాబాద్ సీపీ సజ్జనర్ తెలిపారు. ప్రమాదంలా కనిపించిన ఈ ఘటన వెనుక పక్కా కుట్ర ఉందని.. దర్యాప్తులో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను సీపీ వెల్లడించారు. 2లో

# కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

## పార్థివ దేహం వద్ద పుష్పాంజలి

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. గుండెపోటుతో కాసర్ల పద్మ మరణించారనే వార్త తెలియగానే హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయల్దేరి ఆయన సిరిసిల్లకు వచ్చారు.



# కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

- కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

'స్వచ్ఛ గోదావరి– పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పేజి 2లో ▶




# కిరణ్ కుమార్ సేవలు ఆదర్శనీయం




- విభిన్న విభాగాల బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహణ
- శాఖ నిబంధనలపై అపారమైన పట్టు
- ఆంధ్రప్రదేశ్ శకటం రూపకల్పనలో కీలక పాత్ర
- కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత
- పదవీ విరమణ చేసిన అదనపు సంచాలకులు

2లో

# రూ.1500 కోట్ల భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం:



హైదరాబాద్: నకిలీ పత్రాలతో గండిపేటలో రూ.1500 కోట్ల విలువైన భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహా కొందరు యత్నించారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. పేజి 2లో ▶

# కేఎన్ఆర్ బ్యాంకు లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందే: పట్టాభి



మంగళగిరి: గతంలో జగన్‌కు పీఏగా పనిచేసిన కేఎన్ఆర్‌కు సంబంధించిన బ్యాంకు ఖాతాల లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందేనని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. పేజి 2లో ▶

## నూతన ఎస్సై గా పి రాజు. బాధ్యతలు. స్వీకరణ

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.




మక్తల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎస్ఐ పి. రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు దామరగిద్ద ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి మక్తల్ ఎస్సైగా బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన వై.భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి (విఆర్ ) బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పి. రాజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

## తిరువూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి వారి సౌజన్యంతో - సంస్కృతిక కార్యక్రమాలు

మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,మే.30





తిరువూరు పట్టణంలోశ్రీ మహాలక్ష్మి కళాబృందం అధ్యక్షుడు పులిపాటి నరసింహారావు(స్వామి) ఆధ్వర్యంలో!అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు నటరత్న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు గ్రామంలో ఉన్న శ్రీ త్యాగరాజు గాన వేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సజనాత్మకత మరియు సంస్కృతి వారి సౌజన్యంతో శ్రీ మహాలక్ష్మి కళాబృందం అధ్యక్షుడు పులిపాటి నరసింహారావు(స్వామి) ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి జానపద నృత్యాలు,జోక్స్,మిమిక్రీ, మెజీషియన్,భక్తి గీతాలు,ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని చూసి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం వ్యక్తం చేశారు.

ఈ స్టేజిపై కూచిపూడి,జానపద నృత్యాలు చేసిన పిల్లలు రానున్న రోజుల్లో ఎన్నో కార్యక్రమాల్లో నాట్యాలు చేస్తూ మంచి ఉత్తీర్ణులు అవ్వాలని ఆ కార్యక్రమాన్ని కి విచ్చేసిన ప్రేక్షకులు కాంక్షించారు.

## తిరువూరు పట్టణంలో
### ఘనంగా సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్ జన్మదిన వేడుకలు




మన మహతిప్రతినిధి:భ్రమరాంబ
తిరువూరు న్యూస్,మే.30

తిరువూరు పట్టణంలో ఘనముగా
సమైక్య ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనముగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఆఫీస్ నందు కేక్ కట్ చేసిన.

అనంతరం అందరూ సీనియర్ న్యాయవాదికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అండ్ సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్,మాదాసు టైటాస్ (సామాజిక కార్యకర్త),ఉపాధ్యక్షులు బంక యోహాన్ (పండు),ఆళ్ల నారాయణరావు,చిరసాని లక్ష్మణ,యాదాల కావ్య,నాగ శ్రావణి,ఉష,రోజా,తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్ఆర్ బ్యాంకు లావాదేవీలు చూస్తే అవాక్కవ్వాల్సిందే: పట్టాభి

మొదటిపేజీ తరువాయి

ఎవరి ఖాతాల్లోకి ఎన్ని రూ.కోట్లు వెళ్లాయో ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీ4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఆలోచన చేశారని అన్నారు. గొడ్డలి పార్టీకి కూడా ఒక పీ4 ఉందని.. అదే.. 'పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్' అని ఎద్దేవా చేశారు.

"అడ్డగోలుగా ఆస్తులు సంపాదించడం.. ఖజానాలో సొమ్ములు నింపుకోవడమే గొడ్డలి పార్టీ పీ4. పవర్, ప్రాపర్టీ, పైసా, పార్ట్‌నర్‌షిప్ ద్వారా అనేక మంది లబ్ధిపొందారు. కేఎన్ఆర్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతా పరిశీలిస్తే రూ.20 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఒక సాధారణ పీఏ అర్ధాంగి బ్యాంకు ఖాతాలోకి రూ.20కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి. తిరుపతి, జగ్గయ్యపేట, దర్శి, భోగాపురం ప్రాంతాల్లో ఎకరాలకు ఎకరాలే ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, కడప, తిరుపతిలో హైక్లాస్ అపార్టుమెంట్లు, విల్లాలు ఉన్నాయి. ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటకలో ఆస్తులు విస్తరించాయి. జర్నలిస్టుగా ఉంటూ చిన్న వ్యాపారాలు చేసి సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పీఏగా ఉన్న వ్యక్తి.. ఇన్ని కోట్లు, బంగారం ఎలా సంపాదించారు. రూ.కోట్ల ఆస్తులు ఎలా సంపాదించవచ్చో నేర్పించేందుకు కేఎన్ఆర్ ట్రైనింగ్ సెంటర్ పెట్టుకోవచ్చు" అని పట్టాభి విమర్శించారు.

## న్యాయవాది స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియోతో ఢీకొట్టి హత్య: సీపీ సజ్జనర్

మొదటిపేజీ తరువాయి

"ఈ నెల 23న ఉదయం మొహిజుద్దీన్ స్విమ్మింగ్‌కు వెళ్తుండగా స్కార్పియో వాహనంతో నిందితులు ఢీకొట్టి హత్య చేశారు. వాహనానికి నంబర్ ప్లేట్లు లేకుండా వచ్చి ఢీకొట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించాం. ప్రత్యేక బృందాలతో వారిని అదుపులోకి తీసుకున్నాం. వక్ఫ్ ఆస్తులు, ట్రిబ్యునల్ కేసుల వివాదాలే హత్యకు ప్రధాన కారణంగా విచారణలో వెల్లడైంది. ప్రధాన కుట్రదారుడు ముజాహిద్ ఆలంఖాన్‌ను అరెస్ట్ చేశాం. మొహిజుద్దీన్ హత్య కోసం రూ.15 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

హరియాణాలోని పానిపట్‌లో కిషన్ అలియాస్ పప్పును అదుపులోకి తీసుకున్నాం. జనవరి నుంచి న్యాయవాది కదలికలపై నిందితులు రెక్కీ నిర్వహించారు. హత్య కోసం ప్రత్యేకంగా స్కార్పియో వాహనం కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. డ్రైవర్ అభిజిత్ అలియాస్ నాని వాహనం నడిపి హత్య చేసినట్లు గుర్తించాం. నిందితుల నుంచి రూ.10.10 లక్షల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. హత్యకు ఉపయోగించిన స్కార్పియో వాహనాన్ని సీజ్ చేశాం. నిందితుల్లో మరికొంతమంది పరారీలో ఉన్నారు.. వారి కోసం గాలింపు కొనసాగుతోంది" అని సజ్జనర్ వివరించారు.

## 13వ వార్డులో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ




సంగారెడ్డి, మే 29,మన మహతి న్యూస్ :
సంగారెడ్డి పట్టణంలోని 13వ వార్డులో శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వీణ కిరణ్ పాల్గొని డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ వీణ కిరణ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మూడవత్ లక్ష్మణ్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, రాజు నాయక్, బంధుమిత్రులు



హనుమకొండ జిల్లా మే 29 న్యూస్

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ఎంప్లాయ్ మూడవత్ లక్ష్మణ్ నాయక్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బంధుమిత్రులు మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, లావుడియా రాజు నాయక్, భార్య సరూప, కుమారులు పృథ్వీరాజ్ చౌహాన్, రాజశేఖర్, బోడా స్వప్న రామ్ కుమార్, మాలోత్ పావని దేవేందర్ నాయక్, స్వాతి సతీష్ నాయక్, నీల రాం చంద్రనాయక్, రాహుల్, రాకేష్, శ్యాం కుమార్, రాజేష్, చుక్కి చౌక్ల నాయక్, వెంకయ్య నాయక్, పనియా నాయక్, బుజ్జి దేవ్ సింగ్, పూణే రాంసింగ్, రమేష్, బంధుమిత్రులు పాల్గొని నివాళులు అర్పించారు

# 'నైరుతి' రాక మరింత ఆలస్యం

మొదటిపేజీ తరువాయి

మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఇప్పుడప్పుడే ఉపశమనం లభించేలా కన్పించట్లేదు. నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమవుతోంది. జూన్ 4, 5 తేదీల్లో ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

వాస్తవానికి మే 26వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని తొలుత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. కానీ, ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. రుతుపవనాలు నెమ్మదిగా కదులుతుండటంతో వీటి రాక ఆలస్యమవుతోంది. కేరళను తాకిన రెండు, మూడు రోజుల తర్వాత అవి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. గతేడాది, అంచనా వేసిన సమయానికంటే ఎనిమిది రోజులు ముందుగానే మే 24న ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. ఆ తర్వాత మే 26న తెలంగాణలోకి ప్రవేశించాయి.

ఇదిలా ఉండగా.. ఈ ఏడాది సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు తక్కువ పడొచ్చని పేర్కొంది. ఇక, జూన్‌లోనూ యూపీ, హరియాణా, పంజాబ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

# జవాబుదారీతనం ఉండాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

పేపర్ లీక్ విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది.

అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిస్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా వేసింది.

# కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

## రూ.1500 కోట్ల భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం:

మొదటిపేజీ తరువాయి

గండిపేట తహసీల్దార్ ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. డీసీపీ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. "గండిపేట సర్వే నంబర్ 18లో భూమి కబ్జాకు నకిలీ జీవోలు సృష్టించినట్లు గుర్తించాం. నకిలీ పత్రాలు తయారు చేసిన నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయికిరణ్‌లను అరెస్ట్ చేశాం. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నారు. ప్రభుత్వం భూమి క్రమబద్ధీకరించిందంటూ ఫేక్ జీవోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తహసీల్దార్ ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. చట్టబద్ధ హక్కులు లేకుండానే భూమి అమ్మకానికి కుట్ర చేశారు.

ఎకరా రూ.3.5 కోట్లకు విక్రయించేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు చేశాం. బ్యాంక్ పాసు పుస్తకాలు, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నాం. ఈ అక్రమ భూ డీల్‌లో రూ.4కోట్లు చేతులు మారినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడి ఖాతా నుంచి రెండు విడతల్లో డబ్బు బదిలీ జరిగింది. ఆయన ఖాతా నుంచి రూ.1.25 కోట్లు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడిపై నార్సింగి పీఎస్‌లో కేసు నమోదు చేశాం" అని డీసీపీ తెలిపారు.

## కాసర్ల పద్మకు కెటిఆర్ నివాళి

మొదటిపేజీ తరువాయి

అనంతరం కాసర్ల పద్మ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మకు ఘనంగా నివాళులర్పించారు. కాసర్ల పద్మ 2020లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి మున్సిపల్ ఎన్నికల్లో 27వ కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పటికీ ఆమె ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. పది రోజుల కిందట కాసర్ల పద్మ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు. పద్మ
మృతి పట్ల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పాలకవర్గం, పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. కాగా, ఆమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# అనుమతులు లేవు.. పార్కింగే లేదు: నిబంధనలు తుంగలో తొక్కి 'బ్యాంక్విట్ హాల్' ప్రారంభం!

**•నాగారం మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం**

**•ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం**

**•మాస్టర్ ప్లాన్ రోడ్డును మింగేసినా చర్యలేవీ అంటూ ప్రశ్నల వర్షం**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, మే 29:

నిబంధనలు సామాన్యుడికేనా.. బడా బాబులకు వర్తించవా? అంటూ నాగారం మున్సిపాలిటీ అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీ, స్ట్రీట్ నెంబర్ 5 లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన "హ్యాపీ మూమెంట్ బ్యాంక్విట్ హాల్"ను అట్టహాసంగా ప్రారంభించడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని ఆందోళన చెందుతున్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్డులోనే నిర్మాణం?



స్థానికుల కథనం ప్రకారం.. సదరు బ్యాంక్విట్ హాల్‌ను మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉన్న 100 ఫీట్ల రోడ్డు స్థలంలో నిర్మించినట్లు ఆరోపిస్తున్నారు. ఒక కమర్షియల్ హాల్ నిర్మించాలంటే దానికి సరిపడా పార్కింగ్ స్థలం ఉండాలనే కనీస నియమ నిబంధనలను కూడా ఇక్కడ పాటించలేదని, అసలు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకుండా ఈ హాల్‌ను ఎలా ప్రారంభిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఫంక్షన్లు జరిగితే వచ్చే వాహనాలన్నీ రోడ్డుపైనే నిలపాల్సి వస్తుందని, దీనివల్ల కాలనీవాసుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదులు బుట్టదాఖలు.. అధికారుల మామూళ్ల మత్తు?

"అక్రమంగా వెలిసిన ఈ బ్యాంక్విట్ హాల్‌పై సంబంధిత మున్సిపాలిటీ అధికారులకు స్థానికులు పలుమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా




కలెక్టరేట్‌లో జరిగే 'ప్రజావాణి'లోనూ ఫిర్యాదులు అందించారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటే దీని వెనుక ఉన్న అంతర్యమేమిటి?" కాలనీ వాసులు

టాక్స్ ఎలా వసూలు చేస్తున్నారు?

అసలు అనుమతులే లేని ఈ భవనానికి మున్సిపాలిటీ వారు ఏ ప్రాతిపదికన పన్ను విధిస్తున్నారని కాలనీవాసులు నిలదీస్తున్నారు. ఈ భవనానికి డొమెస్టిక్ (ఇంటి) పన్ను వసూలు చేస్తున్నారా లేక కమర్షియల్ (వాణిజ్య) పన్ను వసూలు చేస్తున్నారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చట్టవిరుద్ధమైన ఈ నిర్మాణంపై తక్షణమే స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ అవినీతి వ్యవహారంపై ఉన్నతాధికారులకు మరియు లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం -- కేసు నమోదు

**•నాగారం విజయపురి కాలనీలో 1--2 రోజుల వయస్సు గల మగ శిశువు మృతదేహం గుర్తింపు.. పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలింపు.. బి ఎన్ ఎస్ 93 కింద కేసు నమోదు.**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మే 29

ఈ రోజు కీసర పోలీస్ స్టేషన్‌లో ఒక ఓథెర్ బిఎన్ఎస్ కేసు నమోదు చేయబడినది. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.తేదీ: 28.05.2026 న మధ్యాహ్నం సుమారు 02:00 గంటల సమయంలో, కీసర పోలీస్ స్టేషన్‌కు



చెందిన పి.సి. చి. జంగయ్య (పీసీ 6787), ప్రస్తుతం పెట్రోల్ మొబైల్-2 ఇన్‌చార్జ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో, డయల్-100 ద్వారా తిరుమల శెట్టి సోమరాజు నుండి సమాచారం అందింది. నాగారం, విజయపురి కాలనీ, రోడ్ నెం.4 లోని ధోబీఘాట్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు 1--2 రోజుల వయస్సు గల నవజాత శిశువును తెలుపు రంగు కవర్‌లో వదిలివెళ్లారని, అక్కడ నుండి దుర్వాసన వస్తోందని సమాచారం ఇచ్చారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, నవజాత మగ శిశువు మృతదేహం కనిపించింది. అనంతరం అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని శిశువును పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. తరువాత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్‌లో సీర్ .చీశీ.497/2026 యూ /స్ 93 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఫైర్ నమోదు చేసిన అధికారి బి. నాగరాజు, ఎస్.ఐ.పీ కాగా, దర్యాప్తు అధికారి కె. శ్రీనివాస్, ఎస్.ఐ.పీ. గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

# కొల్తూరు వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**•రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు**

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మే 29

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సుగుణా బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రంలోని సౌకర్యాలు, ధాన్యం నాణ్యతను పరిశీలించారు. రైతులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు.

తూకం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు



తీసుకోవాలని అధికారులకు సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర రైతులకు అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కల్లు గీత వృత్తిని కాపాడాలి...

**•కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం.

కల్లు గీత వృత్తిని కాపాడటానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రకృతి పానీయాలుగా భావించే కల్లు ప్రజల ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని ఈ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి గడుపుతున్న గీత కార్మికులకు ప్రభుత్వం అవసరమైన చోట తాటి వనాలు,నీరా కేఫ్ లు,స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గీత కార్మికులకు



సాంకేతికంగా సేఫ్టీ మోకులు ప్రతి ఒక్కరికి అందజేసి 50 సంవత్సరాలు పైబడిన అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రతి నియోజక వర్గస్థాయిలో కల్లు డిపోలకు అనుమతి ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ని కలిసిన అనిల్ కుమార్ యాదవ్


శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ మే 29:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి లో తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ, పార్టీకి అండగా నిలుస్తున్న మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అనిల్ కుమార్ యాదవ్ తో స్థానికంగా ఉన్న అనేక విషయాలు తెలుసుకున్నారు. స్వర్గీయ మరబోయిన సత్యనారాయణ యాదవ్ పార్టీకి అందించిన సేవలను రాహుల్ గాంధీ కి వివరించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు 2018 శేరిలింగంపల్లి లో జరిగిన బహిరంగ సభకు సంబంధించి విషయాలను అడిగి తెలుసుకున్నారు. మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఢిల్లీ పెద్దలు కూడా సూక్ష్మంగా గమనిస్తున్నారని చెప్పవచ్చు. మధ్యకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాహుల్ గాంధీ వరుసగా అనిల్ కుమార్ యాదవ్ కు కొంత ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. భారత భావి ప్రధాని రాహుల్ గాంధీ ని ప్రత్యేకంగా కలవడం, వారు నేరుగా తనతో పార్టీ క్షేత్రం స్థాయి విషయాలపై చర్చించడం చాలా సంతోషంగా ఉందని, తన పై మరింత భాద్యతను పెంచిందని ఆయన అన్నారు.

## ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం కేసు -- నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 29



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 డిసెంబర్ 1న నమోదైన చిన్నారి అత్యాచారం కేసులో మేడ్చల్ పోక్సో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. సీఆర్పీఎఫ్ అరుంధతి నగర్‌కు చెందిన ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు పర్వేష్ యాదవ్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.

పోలీసుల వివరాల ప్రకారం, అలహాబాద్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పర్వేష్ యాదవ్ (25), ప్రస్తుతం సీఆర్పీఎఫ్ అరుంధతి నగర్‌లో నివాసం ఉంటూ ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఘటనపై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది.

నిందితుడిని 2024 డిసెంబర్ 6న అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, అనంతరం చెర్లపల్లి జైలుకు రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి అతడు జైలులోనే ఉన్నాడు.

ఈ కేసును విచారించిన మేడ్చల్ పోక్సో కోర్టు, నిందితుడిపై నేరారోపణలు రుజువయ్యాయని తేల్చి, తుది తీర్పులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది.

## క్రీడాకారులకు క్రమశిక్షణ చాలా అవసరమన్నారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.

మన మహతి న్యూస్ ప్రతినిధి.




షాద్నగర్ కేశంపేట గ్రామంలో ఎడ్యుకోజ్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ ఫుట్బాల్ టోర్నమెంట్ 2026 బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....అంతర్జాతీయ వేదికలపై క్రీడాకారులను రాణించే విధంగా ఎడ్యుకొజ్ అకాడమీ వారు ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినదనీయమన్నారు.

క్రీడలు ఆడే విద్యార్థులు అతికొద్ది మంది ఉన్నా కూడా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మట్టిలో మాణిక్యాన్ని వెలికి తీసే విధంగా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చారని గుర్తు చేశారు.

మత్తు వదలి మైదానాలు చేరాలన్న నినాదం తో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

క్రీడలు టైం పాస్ కు ఆడవద్దని క్రీడాకారులకు హితవు పలికారు. క్రీడల పట్ల క్రీడాకారులకు

క్రమశిక్షణ ఉండాలన్నారు.

ప్రపంచాన్ని మరచిపోయి ఆడితే ప్రపంచం మీ వైపు చూస్తుందని హితభోద చేశారు.

## ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సర్వసాధారణం: సీఐ

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.




మక్తల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి సుమారు రెండేళ్ల పాటు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు. బదిలీపై జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళుతున్న సందర్భంగా మక్తల్ పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా నూతనంగా మక్తల్ పోలీస్ స్టేషన్కు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

# తిరువూరు సబ్ రిజిస్టర్ కుర్చీ కలహాల కక్ష - బదిలీ అయిన అధికారి మళ్ళీ సభ రిజిస్టర్ సీట్లోకి

- అధికార యంత్రాంగానికే సవాల్ విసిరిన హైడ్రామా!
- ఎన్టీఆర్ జిల్లా తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో చోటుచేసుకున్న పరిణామాలు!
- ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలన చర్చకు దారితీశాయి!
- అవినీతి ఆరోపణలతో వివాదాల్లో చిక్కుకుని ఐజీ కార్యాలయానికి బదిలీ అయిన సబ్‌రిజిస్ట్రార్
- ఆశ్చర్యకరంగా మళ్లీ అదే కార్యాలయంలో ప్రత్యక్షమవడం!
- అధికార వర్గాల్లోనే కాక ప్రజల్లోనూ తీవ్ర అనుమానాలకు కారణమైంది!

**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్,మే.30**

తిరువూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కుర్చీ కలహాల కక్ష! కుర్చీ ఖాళీగా కనిపించగానే మాజీ అధికారి ఎంట్రీ !ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్త సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు !విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ హైడ్రామా చోటుచేసుకుంది!సమాచారం ప్రకారం శ్రీనివాసరావు కొద్దిసేపు వాష్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటాన్ని గమనించిన బదిలీ అయిన మాజీ అధికారి! నేరుగా కార్యాలయంలోకి వెళ్లి అదే కుర్చీలో కూర్చోవడం అక్కడున్న సిబ్బందిని అవాక్కయ్యేలా చేసింది!కొద్దిసేపటికి తిరిగి వచ్చిన కొత్త అధికారి!తన సీట్లో మాజీ అధికారి కూర్చోవడం చూసి ఆశ్చర్యానికి గురయ్యారని తెలిసింది!మీరు ఇక్కడ ఎలా కూర్చున్నారు ? అని ప్రశ్నించగా!నాకు మళ్లీ ఇక్కడికే పోస్టింగ్ ఇచ్చారు!అంటూ సమాధానం ఇచ్చినట్లు సమాచారం!ఆర్డర్ మెయిల్‌లో వస్తుంది అంటూ గంటల తరబడి వుత్కంటత!దీంతో కొత్త అధికారి అధికారిక ఉత్తర్వులు



చూపించాలని కోరగా!మెయిల్‌లో వస్తుంది అని సమాధానం ఇచ్చినట్లు తెలిసిందిఅసలు ఆ ఉత్తర్వులు నిజంగానే ఉన్నాయా?లేక అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నమా?లేక రాజకీయ అండతో నడుస్తున్న వ్యవహారమా?అన్న అనుమానాలతో కార్యాలయంలో గంటల తరబడి గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి!సమాచారం ప్రకారం రాత్రి 9.గంటల వరకు కూడా ఎలాంటి అధికారిక ఉత్తర్వులు అందలేదని తెలుస్తోంది!మీడియా కెమెరాలు ఆన్ కావడంతో మాజీ అధికారి ఫోన్ తీసుకుని వెళ్లిపోయారా?ఈ వ్యవహారం బయటకు రావడంతో విలేకరులు కార్యాలయానికి చేరుకుని చిత్రీకరణ ప్రారంభించారు!మాజీ అధికారి మళ్లీ కుర్చీలో కూర్చున్న దృశ్యాలను కెమెరాల్లో బంధిస్తుండగాఎందుకు ఫోటోలు తీస్తున్నారు ? అని ప్రశ్నించారట.దీనికి విలేకరులు మీరు తిరిగి జాయిన్ అవుతున్నారని వార్త రాయాలి అని సమాధానం ఇవ్వడంతోఆ అధికారి ఫోన్ తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్న పెద్ద ప్రశ్నలు ఇవే!బదిలీ అయిన అధికారి ఇంకా అధికారికంగా రిలీవ్ కాలేదా?రిలీవ్ కాకపోతే కొత్త అధికారిని ఎలా నియమించారు ?నిజంగా రీ - పోస్టింగ్ ఆర్డర్లు వచ్చాయా ?లేక కార్యాలయంపై పట్టు కోల్పోకుండా ఉండేందుకు ఇదంతా స్క్రిప్టెడ్ డ్రామానా?అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి అదే సీటుపై ఇంత ఆసక్తి ఎందుకు ?కుర్చీ కోసం ఇంత పోరా!తిరువూరులో భూముల వ్యవహారాలపై అనుమానాల మబ్బులు!తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో భారీ స్థాయిలో భూముల రిజిస్ట్రేషన్లు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతుండటం తో ఒక సాధారణ బదిలీ అయితే మాజీ అధికారి తిరిగి వచ్చి అదే కుర్చీలో ఎందుకు కూర్చోవాలి ? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో హాట్ టాపిక్‌గా మారింది!ఈ కుర్చీ కోసం ఇంత హడావుడి!వెనుక ఏ శక్తి పని చేస్తోంది?అదృశ్య రాజకీయ హస్తమా ?లేక ఉన్నతస్థాయి అధికారుల అండదండలున్నాయా ?అన్న చర్చలు తిరువూరు పట్టణంలో జోరుగా




సాగుతున్నాయి.ప్రభుత్వానికే సవాల్‌గా మారిన వ్యవహారం ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తే!అదే అధికారి మళ్లీ వచ్చి అదే సీట్లో కూర్చోవడం అంటేప్రభుత్వ ఉత్తర్వులకు విలువ లేదా ?జిల్లా యంత్రాంగం ఆదేశాలు కాగితాలకే పరిమితమా ?ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోని ధైర్యం ఎవరి అండతో వచ్చింది ?అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తున్నాయి!ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలన్న డిమాండ్ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ప్రజాసంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన సమయంలోఅదే అధికారి తిరిగి అదే కుర్చీ కోసం పోరాడటం ప్రభుత్వ ప్రతిష్టకే మచ్చగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు.తిరువూరులో అసలు ఏమి జరుగుతోంది ?ఒక బదిలీఒక ఖాళీ కుర్చీఒక రహస్య మెయిల్ఒక మాజీ అధికారి రీ - ఎంట్రీకార్యాలయం చుట్టూ తిరుగుతున్న అనుమానా మేఘాలు!ఇవి అన్నీ కలిపి తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోనే హాట్ టాపిక్‌గా మార్చేశాయి!కుర్చీపై ఇంత ప్రేమ వెనుక అసలు మిస్టరీ ఏమిటి ? అదృశ్య శక్తి అధికారిదా ? ప్రజాప్రతినిధిదా ?అన్నదే ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది! మరికొన్ని నిజాలు మరోచంచికలో

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

- వృత్తి వికాస కార్యక్రమంలో శిక్షకులుగా ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు.

**సంగారెడ్డి, మే 29,మన మహతి న్యూస్ :**
సహజంగా భౌతికశాస్త్రం అంటే విద్యార్థులకు కొంచెం సంకోచం ఉంటుంది. ఆ భావనను పూర్తిగా మార్చివేసి, విద్యార్థుల మక్కువను చూరగొనే పాఠ్యాంశంగా దానిని మలచాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంకల్పించింది. దానికోసం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.
భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం.ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది.
ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి.
ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు.
ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం.
ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# బక్రీద్ సందర్భంగా మొక్కనాటి ఆదర్శంగా నిలిచిన చిన్నారులు



**వయస్సు చిన్నది.. ఆలోచన పెద్దది**
**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలుపుతూ చిన్నారి ప్రకృతి ప్రేమికులు చిరంజీవి మహమ్మద్ అఫాన్ జైది, అనేజా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. ప్రకృతి హరిత దీక్ష సభ్యులుగా వారు మొక్కలు నాటుతూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించే "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రశంసలు అందుకున్న ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ స్ఫూర్తితో ఈ చిన్నారులు మొక్కలు నాటుతూ, వీపున మొక్క పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. అతిథులకు మొక్కలు అందజేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు.
అమన్, రేష్మల కుమారుడు కుమార్తెలైన ఈ చిన్నారులు, రామవరం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముస్తాఫా పర్వీన్ మనవడు, మనవరాలిగా ఇతర చిన్నారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. బక్రీద్, రంజాన్ వంటి పర్వదినాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు కోరారు.
ఈ చిన్నారులను ప్రకృతి హరిత దీక్ష గౌరవాధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కె ఎన్ రాజశేఖర్, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్ చంద్, గుండపనేని సతీష్, ప్రకృతి ప్రేమికులు మొక్కల బాలు, యంగ్ ఇండియన్ బాలు, ఆకునూరి కనకరాజు, షేక్ గౌస్ భాయ్, తూముల శ్రీనివాస్, నజీర్, జి సుగుణ రావు, కమలా రాణి తదితరులు అభినందించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 2బి హెచ్ కె ఇళ్ల కేటాయింపు -- చారిత్రాత్మక నిర్ణయం

డివిఎంసి సమావేశంలో కేసుల వేగవంత పరిష్కారం, సివిల్ రైట్స్ డే కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు
సఫాయి కర్మచారులకు ఆరోగ్య శిబిరాలు, రక్షణ కిట్లు అందించాలని ఆదేశం
ప్రైవేట్ స్కూళ్లలో 25% రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 29**
దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు 2దీఎఖ ఇళ్లు కేటాయించే నిర్ణయం గర్వకారణమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 25వ తేదీన తహసీల్దార్లు తప్పనిసరిగా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రాలు వేగంగా జారీ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో ఒకే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉండటంతో కేసుల పురోగతి ఆలస్యం అవుతోందని, అదనంగా పీపీ నియామకానికి చర్యలు తీసుకోవాలని కమిటీని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిజన్ స్థాయి సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.
సఫాయి కర్మచారుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, వారికి పీపీఈ కిట్లు, ప్రొటెక్టివ్ కిట్లు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. నష్టపరిహారం వెంటనే అందించాలని, పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష జరగాలని సూచించారు.
సమావేశంలో డీఆర్వో మాలతి, ఆర్డీఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ.

**సంగారెడ్డి, మే 29,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డులో శుక్రవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నరసమ్మ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ చిత్తారి యాదగిరి పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అలాగే



జగన్‌అన్న సురేష్, గురుపాదం సందీప్ అన్న, సంగారెడ్డి మున్సిపాలిటీ మెగ్మా ఆర్‌పీ సబియా సుల్తానా చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.వార్డులోని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామ శివారులో వారణాసి హోటల్ రెస్టారెంట్ ప్రారంభం.



**సంగారెడ్డి, మే 29,మన మహతి న్యూస్ :**
మల్కాపూర్ గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన వారణాసి హోటల్ రెస్టారెంట్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హోటల్‌ను ఏర్పాటు చేయడంపై వారు నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా యువత స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ముందుకు రావాలని సూచించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపార సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం హోటల్ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విఠల్ , గోవర్ధన్ , శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్ ,అంజాద్,దేవేందర్ తదితరులు ఉన్నారు.

# పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు

అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.





# జానపద కథతో 'శక్తి శాలినీ'

'స్త్రీ', 'ముంజ్యా' లాంటి పలు విజయంతమైన చిత్రాలను నిర్మించిన మడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న తదుపరి చిత్రం 'శక్తి శాలినీ'. 'సైయారా' విజయంతో సినీప్రియుల్ని మురిపించిన కథానాయిక అనీత్ పడ్డా ఈ సినిమాలో ప్రధానపాత్రలో నటిస్తుంది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినయంలో కనిపించనుందని ఎప్పట్నుంచో ప్రచారం జరుగుతుంది. తాజాగా ఈ సినిమా జానపద కథ నేపథ్యంలో రూపొందుతుందని తెలిసింది. "బెంగాలీ పురాణాలలోని ఒక జానపద కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటివలే ఈ సినిమా భారీ క్లైమాక్స్ ఘట్టాల చిత్రీకరణను కూడా పూర్తి చేశారు. ఈ చిత్రం శక్తి, శాలినిల మధ్య రివెంజ్ డ్రామాగా రూపొందుతుంది. అనీత్ ఇందులో శక్తి అనే రక్షకురాలిగా, ప్రతీకారం తీర్చుకోవాలనే శాలినీ అనే ఆత్మగా ద్విపాత్రాభినయం చేస్తోంది. ఇందులో ఈ రెండు పాత్రల మధ్య జరిగే ఘర్షణ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంద"ని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ చిత్రంతో పాటు మోహిత్ సూరి దర్శకత్వంలో అహాన్ పాండే సరసన ఓ చిత్రంలో నటిస్తోంది అనీత్.



# జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

తమిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.






# చిరు చిత్రంలో నివేద?

'మెంటల్ మదిలో', 'బ్రోచేవారెవరురా' లాంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి నివేదా పేతురాజ్. వ్యక్తిగత కారణాలతో మూడేళ్లుగా తెరకు దూరంగా ఉన్న ఈ నాయిక ఇప్పుడు సినీప్రియుల్ని తిరిగి పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆమె ఇప్పటికే తెలుగులో వెంకటేశ్ 'ఆదర్శ కుటుంబం'లో ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిసింది. కాగా, ఇప్పుడామె మరో క్రేజీ సినిమాలోనూ భాగమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చిరంజీవి కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. అనస్వర రాజన్ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఇటీవలే చిత్రీకరణ ప్రారంభించుకున్న ఈ సినిమాలో నివేదా ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. తనిప్పటికే సెట్స్‌లోకి అడుగు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. మాస్ అంశాలతో నిండిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో చిరుకి కుమార్తెగా అనస్వర కనిపించనుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్- సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.

# క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక

సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసండ్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది? అసలు మరీచిక ఎవరు? సంజుపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷-లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. ద్వితీయార్థంలో వచ్చే మలుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ. అసలేది నిజమనే ఉత్సుకత రేకెత్తిస్తుంది. దర్శకుడు లాజిక్స్ గురించి పట్టించుకోనేలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తులు ఏ కథ చెబితే అది పోలీసులు విని అక్కడికక్కడికే కేసుపై ఓ నిర్ణయానికొచ్చేస్తుంటారు. ఆ కేసులో ఉన్న వ్యక్తుల్ని, పరిసరాల్ని కనీసం ఆరా తీయడం కానీ, వివరాలు తెలుసుకోవడం కానీ కనిపించదు. దాంతో తెరపై జరిగే తతంగం అంతా నాటకీయంగానే అనిపిస్తుంది . మొత్తంగా ఈ కథలో థ్రిల్ ఉంది కానీ, తెరపైకి దాన్ని ఇంకాస్త బలంగా చూపించివుంటే బాగుండేది.




Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com